క్లుప్తంగా

గుర్రం జాషువా వర్ధంతి



గుర్రం జాషువా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎస్సీ కాలనీ జాషువా నగర్‌లో తెలుగు సాహితి దిగ్గజం, దళితకవి గుర్రం జాషువా వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మాతంగి ప్రభాకర్, కౌన్సిలర్ కస్తాల శ్రావణ్‌కుమార్, బి.రామారావు, సీహెచ్.నాగయ్య, వై.వీరబాబు, కె.సైదులు, ఎం.లక్ష్మయ్య, కె.రాఘవులు, వీరబాబు, నాగార్జున, ఎస్.ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్‌ఐ లక్ష్మీనర్సయ్య

పాలకవీడు : సైబర్ నేరాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన ఉండాలని ఎస్‌ఐ లక్ష్మీనర్సయ్య అన్నారు. ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు బుధవారం పాలకవీడు మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులకు సైబర్ నేరాలు, వివిధ చట్టాలపై కళాబృందం సభ్యులతో కలిసి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ ఇతరులకు ఓటీపీలు, ఏటీఎం కార్డు వివరాలు తెలపవద్దన్నారు. బాల్య, మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కళా బృందం సభ్యులు, పాఠశాల ఎస్‌ఓ సుజాత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలు



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న ఉద్యమకారుడు మామిడి రామారావు

కోదాడరూరల్ : మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఉద్యమకారుడు మామిడి రామారావు విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. అనంతరం గ్రామ సెంటర్‌లో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి వెంకటేశ్వర్లు, చట్టు మురళి, షేక్.నాగులు, వీరబాబు, సీతయ్య, ఉపేందర్ రావు, గోపయ్య, అఖిల్, కార్తీక్ ఉన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి సహకారంతో నోటు బుక్స్ పంపిణీ చేశారు. నేరేడుచర్ల క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, ఉపాధ్యక్షుడు కర్రి సూర్యనారాయణరెడ్డి ఉన్నారు.

మల్టీపర్పస్ వర్కర్ అకాల మృతి

నడిగూడెం : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్‌గా పని చేస్తున్న గంటిపంగు చిన్న వెంకన్న (55) బుధవారం అకాలంగా మృతి చెందారు. మృతునికి భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. చిన్న వెంకన్న మృతదేహాన్ని ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్, ఎంపీఓ దుర్గా ప్రసాద్‌లు సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబసభ్యులకు అత్యవసర ఆర్థికసాయం కింద రూ.10 వేలు అందజేశారు. నివాళులర్పించిన వారిలో నడిగూడెం ప్రత్యేక అధికారి అనిల్, స్థానిక మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, మల్లేష్ యాదవ్, దున్నా రాజు, ఎంఈఎఫ్ నాయకులు కత్తి వెంకటేశ్వర్లు, ఏపూరి పర్వతాలు, గంటిపంగు నాగరాజు ఉన్నారు.

పీడీఎస్‌యూ నాయకుల అరెస్ట్‌పై ఖండన

మఠంపల్లి : అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా పోలీసులు పీడీఎస్‌యూ నాయకులను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్ రావు అన్నారు. బుధవారం మఠంపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించమని అడుగుతుంటే ప్రభుత్వం ఎందుకు భయపడుతుందని ప్రశ్నించారు. విద్యారంగానికి బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆ సంఘం నాయకులు సంతోష్, నాగు, చిన్న, బాబు పాల్గొన్నారు.

సమస్యలకు నిలయంగా పాఠశాల

- విరిగిన మరుగుదొడ్ల తలుపులు
- మరమ్మతులకు గురైన ఫ్యాన్లు
- అధ్వానంగా ల్యాబ్‌లు



మోడల్ స్కూల్‌లోని తరగతి గదిలో విరిగి వేలాడుతున్న ఫ్యాన్లు



తలుపులు సక్రమంగా లేని బాలికల మరుగుదొడ్లు

మఠంపల్లి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) సమస్యలకు నిలయంగా మారింది. పాఠశాలలో బాలికల మరుగుదొడ్లకు తలుపులు, కిటికీలు పాడైపోయాయి. తరగతి గదుల్లో ఫ్యాన్లు మరమ్మతులకు గురయ్యాయి. కొన్ని ఫ్యాన్లు విరిగిపోయి వేలాడుతున్నాయి. సుమారు 50 వరకు గల ఫ్యాన్లలో సగానికి పైగా కాలిపోయాయి. అంతేకాకుండా వర్షాలకు పాఠశాల భవనం పైకప్పు కూడా చమ్మగిల్లుతూ పెచ్చులు ఊడుతున్నాయని బాలికలు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ బోర్డులు ఊడి వైర్లు బయటకు కనిపిస్తుండటంతో భయాందోళన చెందుతున్నారు. అదేవిధంగా ల్యాబ్‌లు దుమ్మూధూళితో అధ్వానంగా తయారయ్యాయి.

తగ్గిన విద్యార్థుల సంఖ్య..

కాగా, పాఠశాలలో ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం ఈ పాఠశాలలో 700 మందికి పైగా ఉన్న విద్యార్థులు ఉన్నారు. కానీ ప్రస్తుతం 430 మందికి పరిమితం అయింది. కానీ పాఠశాలలో వసతులు లేమీ, నిర్వహణ అస్తవ్యస్తంగా తయారవడంతోనే విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని స్పష్టంగా అర్థమవుతోంది.

సమయపాలన పాటించని టీచర్లు !

అయితే ఇక్కడ ఎక్కువ మంది మండలంలోని గిరిజన తండాలకు చెందిన పేద విద్యార్థులే చదువుకుంటున్నారు. వారు రెండేళ్లుగా పాఠశాలలో నెలకొన్న సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఉపాధ్యాయులు కూడా సమయపాలన పాటించడంలేదని పులువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు. కాగా, పాఠశాలలో సమస్యలపై ఉన్నతాధికారులకు విన్నవించామని పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. పాఠశాలకు రవాణా సౌకర్యం సరిగా లేక విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోందని పేర్కొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ సభ్యులు, నాయకులు

చిలుకూరు : మండల కేంద్రంలో బుధవారం పాస్టర్స్ ఫెలోషిప్ చిలుకూరు మండల కమిటీని పాస్టర్స్ ఫెలోషిప్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జె.సుదర్శనం, వర్కింగ్ ప్రెసిడెంట్ జెసఫ్, కోర్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పి.రమేష్, ప్రధాన కార్యదర్శిగా రవితేజ, ట్రెజరీగా ఎం.హనోక్, ఉపాధ్యక్షులుగా ఆర్.జాషువా, జాయింట్ సెక్రటరీగా ఉదయ్, గౌరవ అధ్యక్షుడిగా ఇశ్రాయేలు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఇ.ఉదయ్, ఎం.లూకా, ఎస్. సిద్ధార్థ, గౌరవ సలహాదారులుగా సామ్యూల్, యేసుపాదంలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఫెలోషిప్ నాయకులు సామ్యూల్, పరంజ్యోతి, అల్లూరి అబ్రహం, దానియేలు, సురేష్, మండలాల అధ్యక్షులు సీహెచ్.ఆదాము, లాజర్, పాల్‌చారి, రామారావు, గాబ్రియేల్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ, సిబ్బంది

మునగాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఇంటింటా ఇన్నోవేటర్ నూతన ఆవిష్కరణ పోస్టర్‌ను బుధవారం ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, సిబ్బంది ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. నూతన ఆలోచన, నూతన పనిముట్లు, కళ, కొత్త ఆలోచనలతో చేసిన ఆవిష్కరణలు ఏమైనా ఉంటే వాట్సాప్ ద్వారా పంపించాలని సూచించారు. ఈ విషయంపై గ్రామసభల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. జిల్లా కోర్డినేటర్ అనిల్‌రెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ శైలజ, ఈసీ కళ్యాణ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ వెంకటయ్య మృతి తీరని లోటు

నేరేడుచర్ల : మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు ఏసుమళ్ల వెంకటయ్య కుటుంబాన్ని బుధవారం ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడి రాజీవ్‌సాగర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎంపీ వెంకటయ్య అకాల మృతి తీరని లోటన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట హుజూర్‌నగర్ బీఆర్‌ఎస్ సీనియర్ నేత రాపోలు నవీన్‌కుమార్, ప్రణయ్‌కుమార్, పెద్దపంగ ఉపేందర్ ఉన్నారు.

సాగర్ నీటితో చెరువులు నింపాలి

నేరేడుచర్ల : నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని చెరువులు, కుంటలను సాగర్ నీటితో నింపాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నేరేడుచర్లలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లోని చెరువులు, చేతి పంపులు, బోర్లు ఎండిపోయి నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చెరువులు నింపితే గ్రౌండ్ వాటర్ పెరిగి ప్రజల దాహార్తి తీరుతుందని అన్నారు.

మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాల చెల్లింపు

మఠంపల్లి : మండలంలోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లిస్తున్నట్లు ఎంపీడీఓ ఆంజనేయులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంతో పాటు పెదవీడులో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల్లో నిధుల లేమితో నిలిచిపోయిన సిబ్బంది వేతనాలను ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిందని, కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు సిబ్బందికి వేతనాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు మట్టయ్య, లక్ష్మణ్‌నాయక్, బిల్ కలెక్టర్ నాగేష్, సిబ్బంది ఇంటి రవి, తదితరులు ఉన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నడిగూడెం : కొత్తగా పట్టదారు పాస్ బుక్‌లు పొందిన రైతులు వచ్చే నెల 5వ తేదీ లోపు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల ఇన్‌చార్జ్ వ్యవసాయాధికారి బి.రాజు కోరారు. బుధవారం మండల కేంద్రంతో పాటు సిరిపురం రైతు వేదికలలో రైతుల నుంచి రైతు బీమా దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. గతంలో రైతు బీమా చేయించుకున్న రైతులు నామిని మార్పులు, చేర్పులు ఉంటే ఈ నెల 30 లోగా దరఖాస్తులను వ్యవసాయ విస్తరణాధికారులకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు పిచ్చయ్య, వినోద్, రైతులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల పరామర్శ



ఉదయ్‌కుమార్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

గరిడేపల్లి : బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మండలంలోని గడ్డిపల్లి గ్రామానికి చెందిన రామినేని ప్రభాకర్ కుమారుడు రామినేని ఉదయ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం ఆయన మృతదేహాన్ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, గోలి మధుసూదన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డిలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పోకల వెంకటేశ్వర్లు, నర్సింగ్ అంజయ్య, జనిగల శ్రీనివాస్‌గౌడ్, ఎడవెల్లి చంద్రశేఖర్ రెడ్డి, చిత్తలూరి సోమయ్య, పాలిశెట్టి అంజయ్య, రామినేని కృష్ణయ్య, మేకల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వన మహోత్సవం

మఠంపల్లి : మండల కేంద్రంతో పాటు రామచంద్రాపురంతండా, మంచ్యాతండా, అవిరేణికుంటతండా, లాలితండా, చౌటపల్లి, తదితర గ్రామాల్లో బుధవారం వన మహోత్సవాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రోడ్లు, చెరువు కట్టలు, పొలం గట్లు, డొంకదారుల్లో మొక్కలు నాటారు. పంచాయతీ కార్యదర్శులు మద్దుల వెంకటేశ్వర్లు, మట్టయ్య, రాజు, లక్ష్మణ్‌నాయక్, ఉమ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలని కబడ్డీ జాతీయ మాజీ క్రీడాకారుడు రవీందర్ రెడ్డి అన్నారు. శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా హుజూర్‌నగర్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం అబ్దుల్ లతీఫ్, పీడీ జనార్దన్ రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టు సరికాదు

కోదాడరూరల్ : అసెంబ్లీ సమావేశాల జరుగుతున్న వేళ విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా కార్యదర్శి డి.రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేస్తానని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి నేడు విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తున్న పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులను అరెస్టు చేసి నిర్బంధించడం ఏంటని ప్రశ్నించారు.

30,31 తేదీల్లో గిరిజన చైతన్య సదస్సు

మేళ్లచెరువు : మఠంపల్లి మండల కేంద్రంలో ఈ నెల 30, 31 తేదీల్లో జరిగే జిల్లా గిరిజన సంఘం చైతన్య సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో వారు సదస్సు పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్యా పాండునాయక్, జిల్లా అధ్యక్షుడు మాళోతు బాలునాయక్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు, స్వామి నాయక్, నాగేశ్వరరావు, గాంధీనాయక్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆర్‌బీఎస్‌కే డాక్టర్లు నాగేందర్, మంగ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని మైనార్టీ స్కూల్‌లో విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలుషిత నీరు తాగవద్దని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని తెలిపారు. అనారోగ్యానికి గురైతే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రిన్సిపాల్ రెహానా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

నడిగూడెం : కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెల్లబల్లి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ జి.పద్మావతి కోరారు. బుధవారం తెల్లబల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని శ్రీరంగాపురం, చాకిరాల, రత్నవరం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను ఆమె పరిశీలించారు. తరగతుల బోధన, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఆమె వెంట సీఆర్‌పీ నందిగామ రామారావు, ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, ఉపాధ్యాయులు రవీందర్, సురేష్, కరుణ, తదితరులు ఉన్నారు.

పంచాయతీరాజ్ నడిగూడెం ఏఈగా ప్రత్యూష



నడిగూడెం : నడిగూడెం మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈగా ప్రత్యూష బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విధుల్లో చేరారు. ఆమె నూతన్‌కల్ మండలం నుంచి బదిలీపై వచ్చినట్లు ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్ తెలిపారు.

స్మార్ట్ ఇన్వెస్టర్స్‌పై విద్యార్థులకు అవగాహన

చిలుకూరు : మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యార్థులకు బుధవారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆదేశాలతో ముంబాయికి చెందిన సెబీ స్టాక్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్మార్ట్ ఇన్వెస్టర్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఉపాధి కోసం వెతుక్కోకుండా షేర్ మార్కెట్‌పై అవగాహన కల్పించుకొని డబ్బు సంపాదించుకోవచ్చని తెలిపారు. సాఫ్ట్‌వేర్ రంగంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సెబీ స్టాప్ ట్రైనర్స్ సారిక లోమిత, వెంకటకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలతో రుణమాఫీకి నోచుకోని రైతులు



ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

గరిడేపల్లి : నిబంధనల కారణంగా అర్హులైన చిన్న, సన్నకారు రైతులు రుణమాఫీకి నోచుకోవడం లేదని, ప్రభుత్వ ఆంక్షలు సరిచేసి రైతులకు న్యాయం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట రుణమాఫీ కాని రైతులతో కలిసి సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి ప్రీయతమ్‌కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, పోకల ఆంజనేయులు, చేవ వెంకన్న, పోకల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రం



నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

హుజూర్‌నగర్ : కేంద్రం ప్రభుత్వం రైతు వ్యతిరేక బడ్జెట్ ప్రవేశ పెట్టిందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు యల్లావుల రాములు, ఏఐకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు కొప్పోజు సూర్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ ఆరోపించారు. ఈమేరకు బుధవారం హుజూర్‌నగర్‌లోని ప్రధాన రహదారిపై వారు నల్ల కండువాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు రైతాంగానికి మొండి చేయి చూపిందని అన్నారు. 2019 – 20లో వ్యవసాయానికి 5.46 శాతం కేటాయించి అప్పటి నుంచి తగ్గిస్తూ 2024– 25 బడ్జెట్‌లో కేవలం 3.15 శాతం కేటాయించి చేతులు దులుపుకున్నారన్నారు. దీంతో సబ్సిడీలు తగ్గి, వడ్డీ రేట్లు పెరుగుతాయని తద్వారా రైతులు, వ్యవసాయ కూలీలు, మధ్యతరగతి ప్రజలు వీధిన పడే పరిస్థితి వస్తుందని వారు వాపోయారు. కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, మామిడి నరసయ్య, జక్కుల రమేష్, మామిడి వెంకయ్య, బత్తిని మల్ల య్య, కొట్టు మోహన్‌రావు, యల్లావుల రాము, తురక అంజయ్య, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

అనంతపద్మనాభస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి ఆలయంలో అనంతపద్మనాభస్వామికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, మంగళాశాసనం, అనంతపద్మనాభస్వామికి పంచామృతాలతో అభిషేకం, అర్చన, మన్యసూక్త పారాయణం, అష్టోత్తర శత నామావళి, అలంకరణ, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కంకర మిల్లుపై ఫిర్యాదు.. ఆర్డీఓ విచారణ



విచారణ జరుపుతున్న ఆర్డీఓ వేణుమాధవరావు

మోతె : మండలంలోని రాఘవాపురం గ్రామ పరిధిలో గల కంకర మిల్లులో జరిపే స్టోన్ బ్లాస్టింగ్ వల్ల పంట పొలాలు దెబ్బతింటున్నాయని రైతు పజ్జూరి శేషగిరి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఆర్డీఓ వేణుమాధవరావు కంకర మిల్లుపై విచారణ జరిపారు. చుట్టుపక్కల పంట పొలాల రైతులతో మాట్లాడారు. కాగా, స్టోన్ బ్లాస్టింగ్ వల్ల తమ పొలాలకు ఎలాంటి నష్టం లేదని చుట్టుపక్కల గల రైతులు ఆర్డీఓకు తెలిపారు. పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తానని ఆర్డీఓ పేర్కొన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సంఘమిత్ర, ఆర్‌ఐలు మల్సూర్, నిర్మల, రైతులు ఉన్నారు.

అంకితభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు

మోతె : అంకిత భావంతో పని చేసే ఉపాధ్యాయులకు సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని ఎంఈఓ గోపాల్‌రావు అన్నారు. మోతె మండలంలోని హుస్సేన్‌బాద్‌లో గల ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు షరీనా సుల్తానా, ఏ.నరేష్, ఎం.అరుణాచలం, వెంకన్నలను బుధవారం పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు షరీనా సుల్తానా పాఠశాల అభివృద్ధికి రూ. పది వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జీహెచ్‌ఎం ఆనంద్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు గోపగాని గిరి, వెంకన్న, శోభన్, వెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కరువు భత్యాలు విడుదల చేయాలి



సభ్యత్వ నమోదులో పాల్గొన్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

హుజూర్‌నగర్ : పెండింగ్‌లో ఉన్న నాలుగు కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి దామోదర్ కోరారు. బుధవారం హుజూర్‌నగర్‌లో టీఎస్ యూటీఎఫ్ మండల సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు. 30 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలో స్కావెంజర్లు, స్వీపర్లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జహూరే ఆలం, లక్ష్మీకాంత్, రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణ, చిక్కుళ్ల గోవిందు, వెంకటేశ్వర్లు, పూర్ణచందర్‌రావు, సుందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

బీసీల మహాధర్నాను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌గౌడ్

మునగాల : చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీ సబ్ ప్లాన్ కేటాయించాలని, క్రిమిలేయర్ రద్దు చేయాలనే డిమాండ్లతో ఆగస్టు 6, 7, 8 తేదీల్లో బీసీ సంఘం ఆధ్వర్యంలో పార్లమెంటు దగ్గర నిర్వహించబోయే మహాధర్నాలో బీసీ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ కోరారు. బుధవారం మునగాల మండలంలోని ఆకుపాములలో నిర్వహించిన బీసీ విద్యార్థి సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని కోరారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, యువత ఉపాధి కోసం ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు దొంతగాని నాగేశ్వరరావు, పోలంపల్లి మణికంఠ, పోలంపల్లి అశోక్, అమరగాని ఉపేందర్, పోలంపల్లి వీరబాబు, వేముల శివ, సురగాని పరుశరాం పాల్గొన్నారు.

వైభవోపేతం.. నారసింహుని కల్యాణం



మట్టపల్లిలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మట్టపల్లి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో సుప్రభాతసేవ, ప్రాతకాలార్చన, నిత్యహోమం, మూలవిరాట్ స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీస్వామీ అమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవం చేపట్టారు. విష్వక్సేనారాధన, రక్షాభంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలతో కల్యాణ తంతును పూర్తిగావించారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను గరుడవాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, నారాయణాచార్యులు, మంగాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, మంగాచార్యులు, ఆంజనేయాచార్యులు, భక్తులు ఉన్నారు.

ఆగస్టు 25న జిల్లా స్థాయి భజన పోటీలు

హుజూర్‌నగర్ : కళోత్సవ జాతరలో భాగంగా హుజూర్‌నగర్‌లో ఆగస్టు 25న జిల్లా స్థాయి భజన పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీ అన్నమయ్య భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు బాచిమంచి కొండయ్య తెలిపారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆసక్తిగలవారు రూ. 100 చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 6 వేలు, ద్వితీయ బహుమతి రూ. 5 వేలు, తృతీయ బహుమతి రూ. 4 వేలు, నాలుగో బహుమతి రూ. 3 వేలు, ఐదో బహుమతి రూ. 2వేలతో పాటు షీల్డ్ అందజేస్తారని వివరించారు. వివరాలకు భజన పోటీల ఆర్గనైజర్ చప్పిడి భిక్షంను ఫోన్ నంబర్ 9441562007లో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో దొంతగాని సత్యనారాయణ, జొన్నలగడ్డ గోవిందు, ఆకుల రాము, చప్పిడి భిక్షం పాల్గొన్నారు.